క్లుప్తంగా

సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం



ఆమనగల్లు ఎస్‌ఐ వెంకటేశ్‌కు విరాళం అందిస్తున్న రాకేశ్‌రావ్

ఆమనగల్లు: మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామానికి చెందిన బొప్పుపల్లి రాకేశ్‌రావ్ విరాళం అందజేశారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఎస్‌ఐ వెంకటేశ్‌కు శెట్టిపల్లిలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ఆయన రూ. లక్ష చెక్కు అందించారు. ఈ సందర్భంగా రాకేశ్‌రావ్‌ను ఎస్‌ఐ సత్కరించారు.

వీరభద్రస్వామి కల్యాణానికి రావాలని ఆహ్వానం



కిషన్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న వీరశైవ సంఘం నేతలు

ఇబ్రహీంపట్నం: శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామికి ఆదివారం నిర్వహించనున్న కల్యాణానికి రావాలని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను శుక్రవారం వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం నేతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, ఆ సంఘం నాయకులు శెట్టి శివకుమార్, మాయిని ఆనందప్ప, విశ్వనాథ్, కిరణప్ప, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

మంచాలలో కంటి అద్దాలు పంపిణీ



బాలికల ఉన్నత పాఠశాలలో కంటి అద్దాలు పంపిణీ చేస్తున జనసందేశ్ ఫౌండేషన్

మంచాల: మంచాల మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం జన సందేశ్ ఫౌండేషన్ కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గోగిరెడ్డి లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి దన్నె భాషయ్య మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీన మంచాల బాలికల ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించామన్నారు. ఈ శిబిరంలో 30 మంది విద్యార్థులకు కంటి అద్దాలు అవసరమని వైద్యులు గుర్తించి వారికి స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యుడు వింజమూరి వెంకట్‌రెడ్డి, సాధురం కంటి వైద్యశాల వైద్యుడు ఎంఎస్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూసీ, క్యాంప్ కో ఆర్డినేటర్ అశ్వల బాలరాజ్, స్థానిక యువకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూత



కదారి దీపికకు నగదు అందజేస్తున్న భీంరెడ్డి తదితరులు

తుర్కయంజాల్: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థులకు చేయూత నందిచడానికి దాతలు ముందుకు రావాలని లయన్స్ క్లబ్ ఆఫ్ రాగన్నగూడ మాజీ అధ్యక్షుడు సామ భీం రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాగన్నగూడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024–25 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఆయన ఆర్థిక సాయం అందజేశారు. 539 మార్కులు సాధించిన కదారి దీపికకు రూ. 10వేలు, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన కానుగల హాసిని, కాండ్లే అభిజిత్‌లకు రూ. 5వేల చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చంద్రయ్య, మాజీ సర్పంచ్ పూజారి శంకరయ్య గౌడ్, దాసరి సుధాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

ఉత్తమ బస్టాండ్‌గా ఇబ్రహీంపట్నం ఎంపిక

ఇబ్రహీంపట్నం: రీజినల్ పరిధిలో ఇబ్రహీంపట్నం ఆర్టీసీ బస్టాండ్‌ను ఉత్తమ బస్టాండ్‌గా ఎంపిక చేశారు. కాచిగూడ డిపోలో శుక్రవారం నిర్వహించిన ప్రగతి రథ చక్రాలు సన్మాన కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ సుధా పరిమళ స్థానిక డిపో మేనేజర్ వెంకట నర్సప్పకు రూ. 5వేల చెక్కు అందజేసి సన్మానించారు.



ఇబ్రహీంపట్నం: క్యాంపు కార్యాలయం జెండా వందనంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి



మంచాల: తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణలో తహసీల్దార్ వెంకటప్రసాద్ తదితరులు



ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న కమిషనర్ బాలకృష్ణ

మువ్వన్నెల జెండా

స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఇబ్రహీంపట్నం, ఆమనగల్లులో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో, కార్యాలయాల వద్ద, వాడవాడల మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. స్థానిక క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, అధికారులు మాట్లాడారు. ప్రతిఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలని సూచించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకున్నారు. వారి ఆశయ సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు.



అబ్దుల్లాపూర్‌మెట్: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి



ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న సీఐ రవికుమార్



తుర్కయంజాల్: ఎక్సెల్ డిఫెన్స్ అకాడమీలో జెండాకు వందనం చేస్తున్న కల్వకుంట్ల కవిత



మంచాల: మండల కార్యాలయం వద్ద నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు



ఇబ్రహీంపట్నం: స్ఫూర్తి యూత్ అసోసియేషన్ పంద్రాగస్టు వేడుకల్లో సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్‌ఐ చందర్‌సింగ్



కడ్తాల్: కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఇబ్రహీంపట్నం: బీఆర్‌ఎస్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



కడ్తాల్: పోలీస్‌స్టేషన్ వద్ద జాతీయ జెండా ఎగురవేసిన సీఐ గంగాధర్



మాడ్గుల: మండల కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అధికారులు, నాయకులు



తుర్కయంజాల్: దుస్తుల పంపిణీ చేస్తున్న కమిషనర్ అమరేందర్ రెడ్డి తదితరులు

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన బీజేపీ నేత ఆచారి

ఆమనగల్లు: మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఆమనగల్లు పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులకు ప్రజ్ఞ ఉన్నత పాఠశాల యాజమాన్యం సమకూర్చిన దుస్తులను జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కండె హరిప్రసాద్, మాజీ కౌన్సిలర్లు చెన్నకేశవులు, విజయ్‌కృష్ణ, నర్సింహా, పాషా, మండల బీజేపీ అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనివాస్, నాయకులు జానయ్య, మల్లయ్య, ప్రజ్ఞ ఉన్నత పాఠశాల యాజమాన్యం వెంకటయ్య, రాఘవేందర్, ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య, రమేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు బహుమతులు అందజేత

ఆమనగల్లు: బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలైన న్యాయవాదులకు ఆమనగల్లు జూనియర్ సివిల్ జడ్జి కాటం స్వరూప బహుమతులు అందజేశారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణంలోని కోర్టు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జడ్జి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా స్వరూపను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యాదీలాల్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులుయాదవ్, కోశాధికారి కృష్ణ, క్రీడా కార్యదర్శి శేఖర్, సీనియర్ న్యాయవాదులు లక్ష్మణ శర్మ, జగన్, న్యాయవాదులు రామకృష్ణ, విజయ్‌కుమార్, మల్లేశ్, గణేశ్ గౌడ్, సంతోష్, సర్దార్‌నాయక్, బిక్యానాయక్, శ్రీనివాస్, రమేశ్, మహేశ్, శ్రీశైలం, నరేందర్, సూపరింటెండెంట్ మురళీధర్, సిబ్బంది, రవీందర్, గణేశ్, శివ తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లులో విజేతలకు బహుమతులు అందిస్తున్న జడ్జి స్వరూప

రక్తదానంతో.. ప్రాణదాతలుకండి

- వీఆర్‌వన్ ఫౌండేషన్ చైర్మన్ వేంకటేశ్వర రెడ్డి
- జాపాలలో రక్త దాన శిబిరం

మంచాల: రక్త దానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని వీఆర్‌వన్ ఫౌండేషన్ చైర్మన్ కుకుదాల వేంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మంచాల మండలంలోని జాపాల గ్రామంలో వీఆర్ వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభయ ఫౌండేషన్ బ్లడ్‌బ్యాంక్ సహకారంతో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 50 మంది యువకులు పాల్గొని రక్త దానం చేశారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

వీఆర్‌వన్ ఫౌండేషన్, విజన్ ఐ కేర్ కంటి వైద్యశాల సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 100 మంది పాల్గొన్నారు. వారిలో 20 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. మరో 40 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అదే విధంగా గ్రామంలో 50 వీధి దీపాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు వీఆర్ వన్ ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వన్ ఫౌండేషన్ సభ్యులు అశ్వల బాలరాజ్, విష్ణువర్ధన్‌రెడ్డి, నోముల పరమేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



జాపాలలో రక్త దానం చేస్తున్న యువకులు

చేనేత కళాకారుడికి సత్కారం




కొల్కులపల్లిలో గుర్రం చంద్రమౌళిని సత్కరిస్తున్న నాయకులు

మాడ్గుల: ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర స్థాయి అవార్డు పొందిన మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన చేనేత కళాకారుడు గుర్రం చంద్రమౌళిని గ్రామస్థులు సత్కరించారు. కొల్కులపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు బట్టు ధర్మరెడ్డి బీజేపీ జిల్లా నాయకులు కాసుల వెంకటేశ్, మట్ట వేంకటేశ్‌ల ఆధ్వర్యంలో చేనేత కళాకారుడు గుర్రం చంద్రమౌళి, శశికళ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జంగయ్య, సుధీర్, పాండు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే కాలె యాదయ్య
- చేవెళ్లలో తాత్కాలిక మున్సిపల్ కార్యాలయం ప్రారంభం

చేవెళ్ల: మున్సిపల్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్లలో ఏర్పాటు చేసిన తాత్కాలిక మున్సిపల్ కార్యాలయాన్ని కమిషనర్ వెంకటేశంతో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ప్రస్తుతం అన్ని శాఖల వారీగా అధికారులు, సిబ్బంది ఉండేందుకు ఇది సరిపోతుందని చెప్పారు. కొత్త భవనం మంజూరయ్యే వరకూ దీన్ని వినియోగించుకోవాలని సూచించారు. చేవెళ్లను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రభుత్వ సహాయ సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, నాయకులు డి.వెంకట్‌రెడ్డి, ఎం.క్రిష్టారెడ్డి, ఆగిరెడ్డి, రాములు, మోహన్‌రెడ్డి, మల్లేశ్, రమేశ్, గోపాల్‌రెడ్డి, యాదయ్య, శ్రీనివాస్, మానిక్యరెడ్డి, రవి, వెంకటేశ్, నరేందర్, తదితరులు ఉన్నారు.



మున్సిపల్ తాత్కాలిక కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్

పాఠశాల అభివృద్ధికి విరాళం

ఆమనగల్లు: గౌరారం ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి శెట్టిపల్లి గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ కోట్ల సాయిబాబా రూ.10వేలు విరాళం అందజేశారు. ఐదేళ్లుగా మూతపడిన ప్రాథమిక పాఠశాలను ఈ విద్యాసంవత్సరం నుంచి తిరిగి ప్రారంభించారు. పాఠశాల అభివృద్ధికి, నిర్వహణ కోసం పలువురు దాతలు ముందుకు వచ్చి సాయం అందిస్తున్నారు. అందులో భాగంగా శెట్టిపల్లి గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ కోట్ల సాయిబాబా మిత్రుడు వెంకటాపురం శివ ద్వారా పంపించారు. గౌరారం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసాచారికి అందించారు.

పోచమ్మ బోనాలకు విరాళం

కడ్తాల్: మండల కేంద్రంలో పోచమ్మ తల్లి బోనాల నిర్వహణకు, జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి రూ. 50 వేలు విరాళం అందజేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ సత్యంయాదవ్‌కు రూ.50 వేల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఆధ్యాత్మికత, భక్తిభావంతో సమాజంలో శాంతి నెలకొంటుందన్నారు. బోనాలను ప్రశాంత వాతావరణంలో వైభవంగా జరుపుకోవాలని, ఉత్సవాలను జయప్రదం చేసేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు మల్లేశ్‌గౌడ్, రాంచందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, నాయకులు భానుకిరణ్, ఆటోమొబైల్ శ్రీనివాస్‌రెడ్డి, జంగయ్య, శ్రీకాంత్, మహేశ్, యాదయ్య, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ చేయూత

ఇబ్రహీంపట్నం: ముకునూర్‌లోని కేంద్ర ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు రోటరీ క్లబ్ సహాయ సహకారాలను అందించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం ఆ పాఠశాలకు కంప్యూటర్ సిస్టమ్‌తో పాటు రూ.10వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్ రోటరీ క్లబ్ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



కడ్తాల్: బోనాల ఉత్సవాలకు విరాళం అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి



ఆమనగల్లు: ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌చారికి విరాళం అందిస్తున్న శివ



ఇబ్రహీంపట్నం: ముకునూర్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులతో రోటరీ క్లబ్ బృందం